WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

31-1-2025




07

## సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి దయాకర్ రెడ్డి సత్కారం

కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్‌గా నియమితులైన యరబోలు సూర్యనారాయణ రెడ్డిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కారించారు

# నిఘా వ్యవస్థ మరింత పటిష్టం





### విజబుల్ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ

- చోరి కేసుల్లో నిందుతుల కట్టడికి.... చోరి సొత్తు రికవరీకి ప్రత్యేక బృందాలు
- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి, పోక్సో, పెండింగ్ కేసుల్లో విచారణ వేగవంతం
- సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్, నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.

08



02

## తాగునీటి కోసం ఆందోళన...!

### పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన

రెండేళ్లగా తాగునీటి కోసం ఎదురుచూ స్తున్నామని... అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆందోళన నిర్వహించారు. నేలకొండపల్లి మండలం లోని తిరుమ లాపురం తండా పంచాయతీలో ఓ ప్రాంతంకు చెందిన ప్రజలకు తాగునీటి సరఫరా చేయటం లేదని... గురువారం మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.



## కాంగ్రెస్ హామీలన్నీ మోసపూరితం

- ప్రజల్ని మభ్య పెట్టేందుకే మాయ మాటలు
- 15 నెలలు గడిచిన ఒక ఉద్యోగం లేదు
- మహాత్మా గాంధీ విగ్రహం కి వినతిపత్రం సమర్పించామని బిఆర్ఎస్ నేతలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అధికారంలోకి వచ్చి 420 రోజులు కావస్తున్న ఏ ఒక్క పథకాన్ని ఖచ్చితంగా అమలు చేయలేదని ఆరోపించారు.

03

# ప్రజాస్వామ్యానికి పత్రికలే పునాదులు

## వుదయం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తహసిల్దార్ రాంబాబు



**మధిర, జనవరి 30, మహా:** నేటి పత్రికలు ప్రజాస్వామ్యానికి పునాదులుగా నిలుస్తున్నాయని తహసిల్దార్ రాంబాబు అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వుదయం దినపత్రిక నూతన క్యాలెండర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లపోతుల ప్రసాదరావు ఆధ్వర్యంలో నడుస్తున్న వుదయం దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీయటంలో తగు పాత్ర పోషిస్తుందన్నారు. నేడు ప్రభుత్వం చేపట్టే అనేక కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వుదయం దినపత్రిక ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. వుదయం పత్రిక ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనం సాక్షి అర్సి ఇంచార్జ్ మువ్వా రామకృష్ణ, తెలుగు ప్రభ ఆర్సి ఇంచార్జ్ వేముల నవీన్ కుమార్, సూర్య ఆర్సి ఇంచార్జ్ సుంకర సీతారామ్, మన తెలంగాణ ఆర్సీ ఇన్చార్జి నాళ్ళ శ్రీనివాసరావు, సూర్య రూరల్ దేవిశెట్టి కృష్ణ, ఆర్టిఐ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు, క్యూ న్యూస్ అయ్యప్ప, ఏబీఎన్ న్యూస్ మామిళ్ళపల్లి సతీష్, స్పందన న్యూస్ వంగూరి గోపి, మనం న్యూస్ ఆర్సి ఇంచార్జ్ పార్శపు అరుణ్, సిక్స్ టీవీ యడవల్లి శ్రీధర్, నవ తెలంగాణ ఆర్సి ఇంచార్జ్ అర్జున్, అక్షర విజేత ఆర్ సి ఇంచార్జ్ వాక దాని శ్రీనివాసరావు, నిఘ న్యూస్ ఆర్సి ఇంచార్జ్ తలారి రమేష్, స్పందన న్యూస్ వంగూరి గోపి, పీటీవీ న్యూస్ విజయరాజు, మన తెలంగాణ రూరల్ రిపోర్టర్ పబ్బతి జగదీష్, మర్లపాడు సొసైటీ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి కోసం ఆందోళన...!



**నేలకొండపల్లి జనవరి 30, మహా:** రెండేళ్లగా తాగునీటి కోసం ఎదురుచూస్తున్నామని... అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆందోళన నిర్వహించారు. నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం తండా పంచాయతీలో ఓ ప్రాంతం కు చెందిన ప్రజలకు తాగునీటి సరఫరా చేయటం లేదని...గురువారం మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి సురేష్ కార్యాలయం వద్ద కు చేరుకోగా మహిళలు చుట్టుముట్టి నిలదీశారు. ఆరుపులు, కేకలతో ఆందోళన చేపట్టారు. నీళ్ల కోసం ఊరంతా వెతికి తీసుకోవాల్సి వస్తుందని.. అగ్రహాం వ్యక్తం చేశారు. గ్రామంలో కొంతమంది పంచాయతీ వాటర్ ను 'మోటార్లు ద్వారా ట్యాంక్లకు ఎక్కిస్తున్నారని ఫిర్యాదు చేశారు. మరికొంత మంది పెద్ద పైపులు వేసుకోవటం వలన తమ ప్రాంతం కు రావటం లేదని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన పెద్ద పైపులను మరియు మోటార్ల ద్వారా నీటిని తీసుకుంటున్న వారి మోటార్లు తీసేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆందోళనకారులతో మాట్లాడారు...గేట్ వాల్ వేస్తున్నప్పటికీ పగిలిపోతుందని తెలిపారు. రెండు రోజులలో తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని...అదే విధంగా మోటార్లు, పెద్ద పైపులను తొలిగిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కమదన ప్రవీణ్, బాధితులు తేజావత్ అరుణ, లినీమా, దేవ్లా, ఉపేందర్, సాయి, బద్రు పాల్గొన్నారు.

# కొరిపల్లి శ్రీనివాస్‌కు "డాక్టరేట్" సన్మానం



**ఖమ్మం సిటి, జనవరి 30, మహా:** ప్రముఖ సామాజిక నాయకుడు కొరిపల్లి శ్రీనివాస్ కు "డాక్టరేట్" డిగ్రీ వచ్చిన సందర్భంగా ఈరోజు హైదరాబాద్ తాజ్ మహల్ హెూటల్ లో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడిమర్తి రవి సన్మానితునిగా వ్యవహరించి, కొరిపల్లి శ్రీనివాస్ కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమానికి మాదిగ సంఘాల జేఏసీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డు ప్రదానోత్సవం సందర్భంగా, మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొరిపల్లి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, నన్ను నరసింహా, రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేశం, మండలి తిరుపతన్న, మరపాక సాయన్న, కృష్ణ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు. కొరిపల్లి శ్రీనివాస్ కు "డాక్టరేట్" డిగ్రీ సాధించడం సామాజిక న్యాయం, శిక్షణ, మరియు పోరాటంలో వారి విశేష కృషి యొక్క గుర్తింపు అని ఈ కార్యక్రమంలో ఉన్నవారు పేర్కొన్నారు.

# ముదిగొండలో గాంధీ వర్ధంతి

**ముదిగొండ జనవరి 30(మహా ):** మండల కేంద్రమైన ముదిగొండ తహశీల్దార్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతిను గురువారం నిర్వహించారు.ఈసందర్భంగా తహశీల్దార్ కె సునీతాఎలిజిబెత్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నిరాడంబరతతో జీవనం సాగించారని, ఆయన అనుసరించిన సిద్ధాంతాలు, ప్రజలు స్ఫూర్తి పొందాల న్నారు. అనంతరం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు పి ప్రసన్నకుమార్,ఎస్కె వహీదా సుల్తానా,పమ్మి గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరీదు రాధిక,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రోకలీ పంట మీద అవగాహన కార్యక్రమం




**మధిర, జనవరి 30, మహా:** రైతులకు అధిక లాభాలను అందించే బ్రోకలీ పంటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీనిధి విద్యాసంస్థల అధినేత ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ కుమార్ నెహ్రూ తెలిపారు ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రైతులు ఒకే రకమైన పంటలను పండించడం వలన రోజుకు రోజు దిగుబడులు తగ్గిపోయి నష్టాల పాలు అవుతున్నారని దానికి భిన్నంగా పంట మార్పిడి విధానంతో మరియు అధిక లాభాలను తీసుకువచ్చే కొత్త రకం పంటలను వేయడం ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట గ్రామంలో ఉన్న అభిరాం ఫార్మ్ నందు రైతులకు అధిక లాభాలను తీసుకువచ్చే విధంగా ప్రత్యేకంగా పండించిన కూరగాయల జాతికి చెందిన బ్రోకలీ పంట వ్యవసాయ క్షేత్రం నందు పంట పండించే విధానం మరియు దాని సంబంధించిన మార్కెటింగ్ వంటి పలు విషయాల మీద ఆసక్తి కలిగిన రైతులకు జనవరి ముప్పై ఒకటి మరియు ఫిబ్రవరి ఒకటి రెండవ తేదీల్లో సందర్శన మరియు అవగాహన కార్యక్రమాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు చుట్టుపక్కల ప్రాంతాల రైతులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆసక్తి కలిగిన రైతులు ఈ పంటను పండించే మెలకువలను తెలుసుకునేందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

మహా పత్రిక
ANN తెలుగు




# కాంగ్రెస్ హామీలన్నీ మోసపూరితం

**ప్రజల్ని మభ్య పెట్టేందుకే మాయ మాటలు**

**15 నెలలు గడిచిన ఒక ఉద్యోగం లేదు**

**గాంధీ విగ్రహంకి వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నేతలు**

**15 నెలలు గడచిన ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు**

**ఖమ్మం సిటి , జనవరి 30, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమని బి ఆర్ ఎస్ నాయకులు విమర్శించారు. అధికారంలోకి వచ్చి 420 రోజులు కావస్తున్న ఏ ఒక్క పథకాన్ని ఖచ్చితంగా అమలు చేయలేదని ఆరోపించారు. గురువారం నాడు ఖమ్మం త్రీటౌన్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తయ్యిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మొత్తం మోసపూరితమైనవేనని, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్న మాట ఇప్పటికీ నిలబడలేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పూర్తిగా ప్రజా వ్యతిరేకంగా మారిందని, రైతులు, నిరుద్యోగులు, కౌలు రైతులు, వృద్ధులు, మహిళలు, ప్రతి వర్గం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఒక్క వాస్తవ హామీ కూడా నెరవేర్చని ప్రభుత్వం, ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్త మోసపూరిత ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ఇప్పుడప్పుడే కొత్త తంతుల పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధమవుతోందని విమర్శించారు. సోషల్ మీడియా, ప్రకటనల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనను మెరుగుగా చూపించాలని ప్రయత్నిస్తున్నా, ప్రజలకు నిత్యం ఎదురవుతున్న సమస్యలు అసలు నిజాన్ని బయటపెడుతున్నాయని అన్నారు. కౌలు రైతులకు ఆర్థిక సహాయం, రుణమాఫీ, మహిళలకు ఆర్థిక భద్రత, నిరుద్యోగులకు భృతి, రైతులకు మద్దతు ధర, వృద్ధులకు పెన్షన్ పెంపు వంటి హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వడ్ల కొనుగోళ్లలో జాప్యం, ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల రైతులకు పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, 15 నెలలు గడిచినా ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత, మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల (ఆర్.జె.సి) కృష్ణ, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణమూర్తి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, కూరాకుల వలరాజు, రవి, బొమ్మెర రామ్మూర్తి, మాటేటి కిరణ్, బలుసు మురళీకృష్ణ, బొజెడ్ల రామ్మోహన్, నన్నే, ఉస్మాన్, ఆసిఫ్, నారమళ్ళ వెంకన్న, దండగల రాంబాబు, గ్లోరీ, షకీనా, మాధవి తదితర నాయకులు పాల్గొన్నారు.

### నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఉద్యోగ నియామక ప్రక్రియలను అర్ధాంతరంగా నిలిపివేయడం, కొత్తగా ఉద్యోగాల భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం నిరుద్యోగ యువతకు మోసం చేసినట్లేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని, దీనివల్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. పేదల కోసం కొత్తగా తీసుకువచ్చిన పథకాలు లేవని, ఉన్న పథకాలను సక్రమంగా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

## 1912 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా విద్యుత్ సమస్యల పరిష్కారం



**ఖమ్మం సిటి, జనవరి 30, మహా:** విద్యుత్ వినియోగదారుల సేవలను మరింత మెరుగుపరిచేందుకు 1912 టోల్ ఫ్రీ నంబర్ 24/7 అందుబాటులో ఉంచినట్లు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేందర్ తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినప్పటికీ వినియోగదారులు వెంటనే ఈ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని కోరారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలు, ట్రాన్స్ఫార్మర్ల ఫేల్యూర్లు, లో-వోల్టేజీ, బ్రేక్‌డౌన్‌లు, ప్రమాదకరంగా ఉన్న స్థంబాలు, విద్యుత్ బిల్లుల లోపాలు, మీటర్ల సమస్యలు, కొత్త కనెక్షన్ మంజూరు, సర్వీస్ క్యాన్సలేషన్ మొదలైన అన్ని రకాల సమస్యలకు 1912 నంబర్ తక్షణ పరిష్కార మార్గంగా నిలుస్తుందని వివరించారు. సాంకేతికతను ఉపయోగించి ఫిర్యాదులను సత్వర పరిష్కారం చేసే విధంగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు, ఈ నంబర్‌కు వచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. వినియోగదారులందరికీ 1912 నంబర్ గుర్తుండేలా విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, ప్రతి ట్రాన్స్ఫార్మర్‌పై ఈ నంబర్‌ను ముద్రించడం జరిగిందని వెల్లడించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు, వినియోగదారుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ సమస్యలకు శరవేగంగా పరిష్కారం అందించేందుకు టోల్ ఫ్రీ నంబర్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

## జీళ్ళచెరువులో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి



**పాలేరు, జనవరి 30, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత జాతీపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన పోరాటం మరువలేనిదని, మనిషి తలుసుకుంటే చేయలేనిదంటూ ఏది లేదని, మహాత్ముడు అదే చేసి చూపించారని కొనియాడారు. ఆయన బాటలో పయనిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, ఐతగాని వెంకన్న, ఐతగాని సత్యనారాయణ, అంబాల రామనాధం, అంబాల నాగేశ్వరరావు, జి. నాగేశ్వరరావు, మండవ ఉపేందర్, గ్రామస్థులు అంబాల సత్యనారాయణ, గోపి నాగేశ్వరరావు, గోపి వెంకన్న, ముద్రబోయిన వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోడలపై వాల్ పెయింటింగ్ పరిరక్షణకు కఠిన చర్యలు

**ఖమ్మం సిటి, జనవరి 30, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో సుందరీకరణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల గోడలపై వాల్ పెయింటింగ్ చేపట్టింది. అయితే, కొందరు వ్యక్తులు వాటిపై పోస్టర్లు, స్టిక్కర్లు అతికించడం వల్ల గోడల అందచందం దెబ్బతింటోంది. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులు కఠినంగా స్పందించారు. వాల్ పెయింటింగ్ గోడలకు ఎవరు పోస్టర్లు అతికించినా ఒక్కో పోస్టర్‌కు రూ. 10,000కు మించిన జరిమానా విధించడంతో పాటు, ఆరు నెలల జైలు శిక్ష కూడా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. నగర అందాన్ని పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న రెగ్యులర్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఐడీ కార్డులు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉద్యోగుల సమాచారాన్ని సేకరించి ఫోటోలు తీసే ప్రక్రియ ప్రారంభమైంది. నగర పాలక సంస్థ పరిపాలనా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

### ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ జీతాల విడుదల

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్ల డిసెంబర్ నెల జీతాలు టెక్నికల్ సమస్యల కారణంగా ఆలస్యం అయ్యాయి. అయితే, ఈ సమస్యను పరిష్కరించి జనవరి 29, 30వ తేదీల్లో డిసెంబర్, జనవరి నెల జీతాలను వర్కర్ల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగుల శ్రేయస్సు కోసం కార్పొరేషన్ కృషి చేస్తుందన్నారు.

## వరంగల్ రీజన్ గిడ్డంగుల మేనేజర్లతో సమీక్ష



**ఖమ్మం, జనవరి 30, మహా:** వరంగల్ రీజన్ పరిధిలో గిడ్డంగుల సంస్థ మేనేజర్లతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హన్మకొం డలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గిడ్డంగుల నిర్వహణలో కృషి చేస్తున్న ఉద్యోగులను గుర్తించి తగిన గుర్తింపు అందజేస్తామని తెలిపారు. నిల్వల నిర్వహణతో పాటు రికార్డులను సమయానికి సక్రమంగా మెయింటైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. గిడ్డంగుల నిర్వహణలో అవినీతిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. గిడ్డంగుల్లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో యండి కోర్రా లక్ష్మి, జనరల్ మేనేజర్లు ఆనంద్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ సభ




**ఖమ్మం సిటి, జనవరి 30, మహా:** ఖమ్మం నగరంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ మహోత్సవాన్ని శుక్రవారం బైపాస్ రోడ్డులోని రామకృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి వీరబాబు తెలిపారు. మాల జాతి అభ్యున్నతి, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం ఈ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు, పెద్దలు, రాజకీయ నాయకులు, మేధావులు, సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు, ఐఏఎస్ అధికారి పిఎస్ఎన్ మూర్తి, ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవీప్రసాద్, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ పిల్లి బాలరాజు, బహుజన ప్రజా గాయకులు రెంజర్ల రాజేష్ తదితరులు హాజరవుతారని ప్రకటించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మర్రి ప్రకాష్, అధ్యక్షుడు దాసరి వీరబాబు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయంలోగా టిజి ఐపాస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**ఖమ్మం, మహా:** జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులపై నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్, టి – ప్రైడ్ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును అదనపు కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 22 ప్రతిపాదనలలో 15 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను, తిరస్కరించిన 3 ప్రతిపాదనలను అదనపు కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 4 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి. సీతారాం, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# మాస్ శానిటేషన్



**ఖమ్మం సిటి, జనవరి 30, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో మాస్ శానిటేషన్ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా, రాపర్తి నగర్, కరుణగిరి బ్రిడ్జి, మయూరి సెంటర్ బ్రిడ్జి పరిసరాలను నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ప్రతి డివిజన్‌కు ఇద్దరు కార్మికులను కేటాయించి, క్రమబద్ధంగా బ్రిడ్జిలను శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. నగరంలోని ప్రధాన రహదారులు, బ్రిడ్జిల వద్ద క్రమంగా మురుగు నీటి నిల్వలు, చెత్తాచెదారం తొలగించడం ద్వారా శుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అధికారుల సూచన మేరకు, నగరంలోని ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మరింత కృషి చేయనున్నట్లు నగర పాలక సంస్థ అధికారులు స్పష్టం చేశారు.

## అంగన్వాడి కేంద్రాలు రోల్ మోడల్‌గా ఉండాలి



**ఖమ్మం, జనవరి -30:మహా:** అంగన్వాడీ కేంద్రాలు రోల్ మోడల్ గా నిర్వహించాలని అందుకోసం సిబ్బంది మరింత కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా, శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పోషణ అభియాన్, ప్రీ స్కూల్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, అనీమియా నివారణ మొదలగు వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకొని ఖమ్మం అర్బన్, రూరల్, తిరుమలాయపాలెం, మధిర, కామేపల్లి, కల్లూరు, సత్తుపల్లి సిడిపిఓలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సంక్షేమ శాఖ పరిధిలో తక్కువ పని తీరు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడీ టీచర్ల హాజరు, పనితీరును రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, పిల్లల ఎదుగుదలను వంద శాతం మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని, గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైజ్డ్ సప్లిమెంట్ ఫీడింగ్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపీఓ లు, ఏసిడీపీఓలు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక

| ఖమ్మం టూరిజంకు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారి | జమలాపురం వద్ద అటవీ పార్క్ కాటేజ్ పనులు పూర్తి చేయాలి | పాలేరు లేక్ వద్ద పర్యాటకులు పెరిగేలా చర్యలు చేపట్టాలి |
|---|---|---|

## పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, జనవరి -30:మహా:** జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో చిన్న పిల్లల ప్లే ఏరియా, బోటింగ్ ఏరియా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. పార్క్ లోపల రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. పులిగొండలో క్యాంప్ సైట్ క్రియేట్ చేసుకునే విధంగా పనులు పూర్తి చేసి ఏకో టూరిజం ట్రిప్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.



వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగొండ పర్యాటక ప్రాంతాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వీటికి వచ్చే మార్గాలను వివరిస్తూ కూడా బోర్డులు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం కు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఇరిగేషన్, దేవాదాయ, అటవీ, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పాలేరు లేక్ వద్ద పిక్నిక్ స్పాట్ అభివృద్ధి చేయాలి

పాలేరు లేక్ వద్ద పిక్నిక్ స్పాట్ అభివృద్ధి చేయాలని, ఇక్కడ ప్రజలు అధికంగా వచ్చేలా జాతీయ రహదారి దగ్గర ప్రచార హోర్డింగులు ఏర్పాటు కావాలని అన్నారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ సౌకర్యం సిద్ధం చేయాలని, దీని నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పురావస్తు శాఖ సమన్వయంతో ముందుగా అవసరమైన మరమత్తులు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలని, స్కూల్ విద్యార్థులు, జర్నలిస్టులు, జిల్లా అధికారులతో ఖిల్లాకు హిస్టరీ వాక్ ప్లాన్ చేసుకోవాలని, జాఫర్ బావి వద్ద మార్చి నెలలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

### ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలపై నివేదిక ఇవ్వండి

ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని, మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని,



వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని, రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 30, మహా:** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించిన మహనీయులందరి త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని, వారు కలలు గన్న అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యాల సాధనకు పునరంకితం కావాలని సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు విభిన్న పంథాలో పోరాటాలను కొనసాగించి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించేందుకు కృషి చేశారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించడం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన యోధులందరినీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 30, మహా:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలల ప్రిన్సిపల్ లు మరియు మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మనలోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్ - ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీకానుండగా ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారని, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13వ తేదీ వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి మూడవ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్, పబ్లిక్ పార్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టికర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపివేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలన్నారు.



# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## నేను స్కూలుకు ఆటోలోనే వెళ్ళేవాడిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 30 , మహా:** ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు, విద్యార్థినీ,విద్యార్థులకు ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మంది పాల్గొన్నారు. ఎస్పీతో పాటు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి,జిల్లా రవాణాధికారి వెంకట రమణలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలు రోగాల బారినపడి ఎక్కువగా మరణించడం లేదని, ఎక్కువ మరణాలు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా జరిగి దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. వాహనదారులందరూ హెల్మెట్,సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు.ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం మరియు జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్ మరియు పట్టణ సీఐలు కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్ మరియు జూలూరుపాడు సీఐ ఇంద్రశేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

### బాల్యం స్మృతులను గుర్తు చేసుకున్న ఎస్పీ

తాను కూడా సామాన్య కుటుంబం నుండే వచ్చానని, తన తండ్రి కానిస్టేబుల్ గా పనిచేసారని, తన బాల్యంలో ఆటోలోనే స్కూలుకు వెళ్లే వాడినని, తమను స్వంత మేనమామలా ఆటో డ్రైవర్ "రమేష్ "చూసుకునేవాడని, ఆ ఊహ తెలియని వయసులో తాను కూడా ఆటో డ్రైవర్ అవుదామని అనుకునే వాడినని ఎస్పీ బాల్యాన్ని గుర్తు చేశారు. ఆయన ఇప్పటికీ తమ కుటుంబానికి టచ్ లోనే ఉన్నాడని ఎస్పీ తన బాల్య స్మృతులను గుర్తు చేసారు. ఆటో డ్రైవర్లు చాలా తక్కువ సంపాదిస్తారని, ఆ సంపాదన తమ కుటుంబ సంక్షేమంకోసమే ఖర్చు చేయాలని , చెడు వ్యసనాలకు లోను కావద్దని హితవు పలికారు. ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఇటీవలే దీనికోసం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహించారని తెలిపారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఎలాంటి సహాయం కావాలన్నా తాను చేసేందుకు ఎల్లపుడూ సిద్దంగా ఉంటానని ఎస్పీ సభాముఖంగా హామీనిచ్చారు. ప్రత్యేకించి ఆటో డ్రైవర్ల గురించి ఎస్పీ మాట్లాడడంతో సభ హర్షధ్వానాలతో మిన్నంటింది.

### ఖాకీమయమైన ప్రాంగణం

సుమారుగా 500 కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో సహా హాజరయ్యారు. ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని ఎస్పీ అన్నారు. ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు.పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ



**చింతకాని,(మహా):** మండల పరిది లోని తిమ్మినేనిపాలెం గ్రామా నికి చెందిన పూర్వ విద్యార్థి షేక్ మీరా సాహెబ్ 10వ తరగతి విద్యార్థుల కు పరీక్ష ప్యాడ్లు పెన్నులు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మీరా సాహెబ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు ఉపాధ్యాయులు బిక్షం, నయీంపాషా,కిషోర్,సుగుణ శిరోమణి,శ్రీదేవి,గీత,వరలక్ష్మి పూర్వ విద్యార్థులు దేశబోయిన సురేష్, సోమగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతులకు కదం తొక్కండి

**బోనకల్,జనవరి 30,మహా:** ఎస్సీ రిజర్వేషన్లను ఏబీ సీడీలుగా వర్గీకరించాలని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాల ని కోరుతూ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు వెయి గొంతుల కార్య క్రమానికి కదం తొక్కాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల ప్రభాకర్ పేర్కొన్నారు,గురువారం మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పద్మశ్రీ అవార్డు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. అలాగే ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరగనున్న లక్ష డప్పులు వేల గొంతులతో హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ డబ్బులతో మాదిగ సోదరుల ఇళ్లకు వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని, కొందరు కుహన మేధావులు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని,వారు మాటలను నమ్మి మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే తగిన శాస్తి తప్పదని వారన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక డప్పు ఒక గొంతుతో బయలుదేరాలని కోరారు. అంతిమంగా ధర్మమే గెలుస్తుందని హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరిగే సభకు తూటికుంట్ల గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లి రాంబాబు, ఊటుకూరి గోపి,వంగూరి సతీష్ కుమార్, తుంగ బలరామ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల కిషోర్, కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల చంటి, కంచర్ల నాగేశ్వరరావు మాదిగలు ఉద్యోగస్తులు విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గద్దర్ పై కేంద్ర మంత్రి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు



**నేలకొండపల్లి జనవరి 30 మహా:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...కేంద్ర మంత్రిగా ఉండి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పద్మ శ్రీ అవార్డులు బీజేపీ సొంతం కాదని మంత్రి తెలుసుకోవాలని అన్నారు. గద్దర్ పై బీజేపీ నేతలు అలా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు. సమాజంలో మార్పు కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. గద్దర్ పై మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధిష్టానం కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. –బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు బోయిన వేణు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం





**ఖమ్మం సిటి, జనవరి 30: మహా:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల యొక్క రీజనల్ ముగింపు కార్యక్రమం గురువారం ఖమ్మం నూతన బస్టాండ్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ట్రాఫిక్ ఏ సి పి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో రీజన్ స్థాయిలో మూడు అత్యుత్తమ ప్రమాద రహిత డ్రైవర్లను ఘనంగా సన్మానించడానికి నిర్ణయం తీసుకోబడింది. మొదటి స్థానం లో ఖమ్మం డిపో నుండి బి. రాములు, 28 సంవత్సరాలు 4 నెలలు ప్రమాద రహిత సేవలను అందించినందుకు సన్మానించబడ్డారు. రెండవ స్థానం లో ఖమ్మం డిపో నుండి డి. ఆంథోనీ కూడా 28 సంవత్సరాలు 4 నెలల పాటు ప్రమాద రహిత సేవలను అందించినందుకు, మూడవ స్థానం లో మణుగూరు డిపో నుండి వి. వెంకటేశ్వర్లు, 27 సంవత్సరాలు 5 నెలల పాటు ప్రమాద రహిత సేవలను అందించినందుకు సన్మానించబడ్డారు.డిపో స్థాయిలో ప్రతి డిపో నుండి మూడు సంవత్సరాల ప్రమాద రహిత డ్రైవర్లను సన్మానించడం జరిగింది. మొత్తం 21 మంది డ్రైవర్లు జిల్లా రవాణా అధికారి , ట్రాఫిక్ ఏసిపి చేతుల మీదుగా గౌరవించబడ్డారు.జిల్లా రవాణా అధికారి వెంకట రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాలలో అతి తక్కువ శాతం ఉన్నారని చెప్పారు. వారి కష్టపడి, అంకితభావంతో డ్రైవింగ్ చేస్తున్నారని, అందుకే వారు ప్రమాద రహిత సేవలను అందించగలిగారని చెప్పారు. ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు మాట్లాడుతూ, బస్సులు నడిపేటప్పుడు ఎక్కువగా ఏకాగ్రతతో ఉండాలని, "ప్రారంభించండి – మందగించండి – సురక్షితంగా చేరండి" అనే నినాదాన్ని పాటిస్తూ, ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం అందించాల్సిన బాధ్యత ప్రతి డ్రైవర్ పై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతీయ మేనేజర్ సరిరామ్, ఉప ప్రాంతీయ మేనేజర్ (ఆపరేషన్స్) జి.ఎన్. పవిత్ర, డిపో మేనేజర్లు, ఖాతాల అధికారి, పర్సనల్ అధికారి మరియు ఆర్టీసీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ఖమ్మం సిటి , జనవరి 30 , మహా:** సిపిఐ , బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోని సంజీవరెడ్డి భవన్లో జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావేద్ గార్ల సమక్షంలో, కొత్తా సీతారాములు, వడ్డేబోయిన నరసింహరావు, దొడ్డా అశోక్, పాలకుర్తి నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ఆయన సహచర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావేద్లు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజల సంక్షేమానికి ఇచ్చిన ప్రాధాన్యం, దుర్భర ఆర్థిక పరిస్థితుల్లో కూడా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుకట్టలు వేయకుండా సాగిస్తున్న విధానం మమ్మల్ని ఆకర్షించింది. ప్రజల సంక్షేమ కార్యక్రమాలుకు కాంగ్రెస్ ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది," అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మద్దినేని రమేష్, 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ పాషా, డివిజన్ ఇన్ చార్జి మునగాల బాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని శివరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను లేని వారికి ప్రత్యేక రెవెన్యూ క్యాంప్



**ఖమ్మం అర్బన్ , జనవరి 30: మహా:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురం రైతు వేదికలో ఇంటి పన్ను లేని వారికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక రెవెన్యూ క్యాంపు నిర్వహించబడింది. ఈ క్యాంపును రెవెన్యూ ఆఫీసర్ , రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ రెవెన్యూ క్యాంపులో విశేష స్పందన లభించింది. ఇంటి పన్ను చెల్లింపులు, ఆస్తి అసెస్మెంట్ , పంపు పన్నుల కోసం 220 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వీటిలో 9 అసెస్మెంట్ మ, 3 పంపు పన్నుల దరఖాస్తులు ముఖ్యంగా అందుకున్నాయి. ఈ దరఖాస్తులను సంబంధిత అధికారులకు కమిషనర్ గారు ఫీల్ ఎంక్వయిరీ నిర్వహించి, తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ క్యాంప్ వల్ల పన్ను చెల్లింపులో సులభతరం చేయబడినట్లు, ప్రజలు తమ పన్నుల అవసరాలను తీర్చుకునే దిశగా సాయపడేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## ఇంటి పన్ను లేని వారికి ప్రత్యేక రెవెన్యూ క్యాంప్

**ఖమ్మం అర్బన్ , జనవరి 30: మహా:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురం రైతు వేదికలో ఇంటి పన్ను లేని వారికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక రెవెన్యూ క్యాంపు నిర్వహించబడింది. ఈ క్యాంపును రెవెన్యూ ఆఫీసర్ , రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ రెవెన్యూ క్యాంపులో విశేష స్పందన లభించింది. ఇంటి పన్ను చెల్లింపులు, ఆస్తి అసెస్మెంట్ , పంపు పన్నుల కోసం 220 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వీటిలో 9 అసెస్మెంట్ మ, 3 పంపు పన్నుల దరఖాస్తులు ముఖ్యంగా అందుకున్నాయి. ఈ దరఖాస్తులను సంబంధిత అధికారులకు కమిషనర్ గారు ఫీల్ ఎంక్వయిరీ నిర్వహించి, తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ, ఖమ్మం నగర పాలక సంస్థలోని ప్రజలు తమ ఇంటి పన్ను , పంపు పన్ను చెల్లించాల్సిన అవసరం ఉందని, తద్వారా ఖమ్మం పట్టణ అభివృద్ధికి దోహదపడగలిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ క్యాంప్ వల్ల పన్ను చెల్లింపులో సులభతరం చేయబడినట్లు, ప్రజలు తమ పన్నుల అవసరాలను తీర్చుకునే దిశగా సాయపడేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.





## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**కామేపల్లి జనవరి 30 (మహా ):** గత మూడు నెలల కాలపు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఉపాధి హామీ సిబ్బంది గురువారం కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏపీవో శ్రీ రాణి మాట్లాడుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సిబ్బందికి గత కొంతకాలం నుండి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారని వారికి ఇచ్చేదే అంతంత మాత్రమే వారి కుటుంబ పోషణ భారంగా మారుతుందని తెలిపారు పై అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అజ్మీర రమేష్ ముక్తి శ్రీను వెంకట నరసయ్య బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

**కామేపల్లి జనవరి 30 (మహా ):** భారత స్వాతంత్ర ఉద్యమ యోధుడు భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు కామేపల్లి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం అలుపెరగని పోరాటాలు ఉప్పు సత్యాగ్రహం భక్తి మార్గం శాంతి మార్గంలో ప్రయాణం చేస్తూ దేశ ప్రజలందరినీ మమేకం చేసి తెల్లా దొరల పాలనకు చమర గీతం పాడి స్వతంత్ర దేశంగా మార్చిన చరిత్రకారుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ అనురాధ అజ్మీర రాందాస్ దోర్ల వేణు కొర్ర ద్వాలి భూక్య సీతారాములు సుమన్ అజ్మీర శివ తదితరులు పాల్గొన్నారు

## సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి దయాకర్ రెడ్డి సత్కారం

**పాలేరు , జనవరి 30, మహా:** కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులైన యరబోలు సూర్యనారాయణ రెడ్డిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కారించారు. నూతన కౌన్సిల్ బాధ్యులు దయాకర్ రెడ్డిని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో పాటు కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సూచనల మేరకు చక్కెర కార్మాగార అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

